RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక


వరంగల్ | సంపుటి : 3, సంచిక : 97 | బుధవారం మార్చి 5, 2025 | పేజీలు : 4 | వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ..
నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260, 9701920379





# బరితెగింపు బాసిజం!

## తీవ్ర మనోవేదనలో గ్రూప్-4 ఉద్యోగులు

- బల్దియా 'అతి' పోకడలు!
- అంతా మా ఇష్టారాజ్యం అనే రీతిన వ్యవహారం!
- గ్రూప్-4 ఎంప్లాయిస్‌తో వెట్టి చాకిరి!
- సంబంధం లేని విధులు కేటాయించి పీల్చి పిప్పి చేస్తున్న వైనం!
- 2 నెలలుగా వేతనాల్లేకుండానే విధులు
- ట్రైనింగ్ ఇవ్వకుండానే సంబంధం లేని డ్యూటీలు అలాట్
- గుర్తింపు నంబర్, ప్రాన్ ఐడీకి కాసుల డిమాండ్!
- వరంగల్ బల్దియాలో వేళ్లూనుకుపోయిన అవినీతి..!
- జాబ్ వచ్చినా శాలరీ రాక అవస్థలు పడుతున్న వైనం
- అప్పులు చేస్తూ విధులకు హాజరవుతూ.. మనోవేదనలో కొందరు!
- ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఉద్యోగుల వేడుకోలు

**వేద న్యూస్, ఫోకస్ టీమ్:**



సర్కారీ నౌకరీ అంటే ప్రతి ఒక్కరికీ ఎంత ప్రియమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రభుత్వ ఉద్యోగమొచ్చింద న్న వార్త తెలిస్తే చాలు.. ఆ ఇంటిలోనే కాదు.. ఆ వాడ వాడంతా.. ఊరు మొత్తం పండుగ చేసుకుంటారు. ముఖ్యంగా ఏండ్లుగా కష్టపడి చదివి పోటీలో నిలదొక్కుకుని తమ ఆత్మీయుడు కొలువు సంపాదించాడని తల్లిదండ్రులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ మురిసిపోతుంటారు. ఇక జీవితం బిందాస్‌గా సెటిలవుతుందని, కాలు మీద కాలు వేసుకుని కూర్చోవచ్చని అనుకుంటారు. అది నిజమే కావచ్చు. కానీ, వరంగల్ బల్దియాలో మాత్రం సర్కారీ నౌకరీ వచ్చి సుమారు మూడు నెలలు దాటుతున్నా కనీసంగా ఐడీ కార్డు కూడా లభించని పరిస్థితి నెలకొంది. ఇక జీతం మాట ఎత్తే పరిస్థితే లేదని గ్రూప్-4 ఉద్యోగులు వాపోతున్నారు. దానికి తోడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎగ్జామ్ రాసి జాబ్‌కు సెలక్టయిన వారిని గుర్తింపు నంబర్, ప్రాన్ ఐడీ జనరేట్ చేయడానికి రూ.వేలల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నట్టు తెలిసింది. ప్రభుత్వ కొలువులో చేరిన తమనే డబ్బులు అడుగుతున్న సంగతి తెలుసుకుని కొందరు ఉద్యోగులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సర్కారు ఉద్యోగం సంపాదించిన వారినే ఆమ్యామ్యాలు అడిగేందుకు వెనకాడని బల్దియా పై స్థాయి

మిగతా 4వ పేజీలో..

## టీపీఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**వేద న్యూస్, వరంగల్:**

టీఎన్జీవోస్ యూనియన్ హనుమకొండ జిల్లా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి రమాకాంత్.. పంచాయతీ కార్యదర్శుల ఫోరం(టీపీఎస్ఎఫ్) వారు రూపొందించిన 2025 క్యాలెండర్, డైరీని మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు.

కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం కార్యదర్శి వెంకటరమణ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు జనుగానీ అశోక్ ,కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎండీ రఫీ,జాయింట్ సెక్రటరీ వెంక టేశం, ఈ.సి.మెంబర్ ఆర్షం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్,జాయింట్ సెక్రటరీ భాస్కర్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు శివశంకర్, ప్రవళిక,కల్చరల్ సెక్రటరీ యాకలక్ష్మి, ఈ.సి.మెంబర్లు ఉమాకేశ్వర్, రఘు రాం,హను మకొండ డివిజన్ అధ్యక్షులు యాదగిరి, పరకాల డివిజన్ అధ్యక్షులు వేణుమాధవ్ పాల్గొన్నారు.



## నడ్డా వారసుడి కోసం రంగం సిద్ధం

- బీజేపీ జాతీయ అధ్యక్షుడు కావాలంటే ఆర్ఎస్ఎస్ ఆమోదం తప్పనిసరి

3లో..

## పన్ను వసూళ్ల శాతంలో పురోగతి లేకుంటే కఠిన చర్యలు

- రెవెన్యూ వసూళ్ల పురోగతి పై సమీక్షా సమావేశం
- పన్ను వసూళ్ల పురోగతి ఆశాజనకంగా లేదు
- కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

పన్ను వసూళ్ల పురోగతి ఆశాజనకంగా లేదని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్ను వసూళ్ల పురోగతి పై రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐల వారిగా ఇప్పటివరకు వసూళ్లు చేసిన సంబంధిత సమాచారాన్ని అడిగి తెలుసుకొని వసూళ్ల తీరు పై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ ఆర్థిక సంవత్సరం ముగింపుకు చేరుకునే సమయంలో ఆర్ ఐ లు కనీస లక్ష్యాలను అందుకోకపోవడం సరికాదని, నిర్లక్ష్యాన్ని విడి అంకితభావంతో పన్నులు సేకరించి



లక్ష్యాలను సాధించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఇప్పటివరకు తక్కువ శాతం పన్ను వసూలు జరిపిన బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, ఆర్ ఐ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిప్యూటీ కమిషనర్ లను కమిషనర్ ఆదేశించారు. పన్ను వసూళ్ల శాతంలో పురోగతి లేకుంటే కఠిన చర్యలు తీసుకొంటామని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, రాజేశ్వర్, ఆర్ ఓ లు యూసూఫొద్దిన్, షహజాది బేగం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**



మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, ఎలక్ట్రికల్, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఎక్కడా కూడా తాగునీటి కొరత లేకుండా కరెంట్ కోత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం దామరచర్ల మండలంలో ఇండియన్ సిమెంట్ మరియు అంబుజా సిమెంట్(పెన్నా) యాజమాన్యంతో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీస్ యాజమాన్యంతో మాట్లాడుతూ ఇండియన్ మరియు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీపరిసరాల్లో ఉన్న ప్రతీ గ్రామంలో త్రాగు నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఫ్యాక్టరీ యాజమాన్యం తీసుకోవాలని సూచించారు. పరిసరరాలలో ఉన్న గ్రామాలకు కావాల్సిన విద్య, వైద్యం మౌలిక వసతులు తమ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా గ్రామాలకు అందజేయాలని సూచించారు. వాడపల్లి, ఇర్కిగూడెం, గణేష్ పాడ్, శూన్య పాడు గ్రామాలలో త్రాగు నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామాలలో తమ సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి గ్రామస్థులకు ఉచితంగా ఆర్వో వాటర్ పంపిణీ చేయాలని అన్నారు. అనంతరం అధికారులతో కలసి వాడపల్లి మిషన్ భగీరథ ప్లాంట్ సందర్శించి చుట్టూ గ్రామాలకు నీటి కొరత లేకుండా సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు మరియు తతిదర సిబ్బంది పాల్గొన్నారు.



## వరంగల్ కమిషనరేట్‌కు ఐదు పోలీస్ జాగిలాలు

- నిందితులను పట్టుకోవడంలో పోలీస్ జాగిలం కీలకం
- సీపీ అంబర్ కిషోర్ ఝా

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**

నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో పోలీసు జాగిలాలు కీలకంగా నిలుస్తున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు నూతనంగా వచ్చిన పోలీస్ జాగి లాలను సీపీ మంగళవారం పరిశీలించారు. గత 28వ తేదిన మొయి నాబాద్‌లోని పోలీస్ జాగిలాల శిక్షణా కేంద్రంలో ఎనిమిది నెలల శిక్షణను పూర్తి చేసుకోని వచ్చిన ఐదు పోలీస్ జాగిలాలు వరంగల్ కమిషనరేట్ పోలీస్ డాగ్ స్క్వాడ్‌లో చేరి విధులు నిర్వహించేందుకు సిద్దమయినాయి. ప్రేలుడు పదార్థాలను పసిగట్టే ఈ ఐదు జాగిలాల్లో మూడు బెల్జియన్ మాలినోస్, రెండు గొల్డెన్ రీట్రీవర్ జాతులకు చెందిన జాగిలాలు, వీటికి రానా, జానీ, డయానా, మాక్స్, క్రైరోగా నామకరణం చేయడం జరిగింది.నూతనంగా వచ్చిన ఈ జాగిలాలను సంబంధించిన పూర్తి వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్‌కు హ్యాండ్లర్లు వివరించారు. గతంలోని జాగిలాలు ఎన్నో ప్రేలుడు పదార్థాలను పసిగట్టడంలో విజయం సాధించాయని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గుర్తు చేసారు. నూతనంగా వచ్చిన జాగిలాలకు మెరుగైన వసతిని ఏర్పాటు చేయాల్సిందిగా సీపీ సంబంధిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఆర్.ఐ శ్రీనివాస్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ హెడ్‌కానిస్టేబుల్ ప్రభాకర్‌తో పాటు హ్యాండ్లర్లు రాజేష్ కుమార్,వెంకన్న,సురేష్,దిలిప్‌లు పాల్గొన్నారు.

## సిఏ ఫలితాల్లో ఆల్ ఇండియా 35వ ర్యాంక్‌గా కమలాపూర్ తేజం

**వేద న్యూస్, కమలాపూర్ :**



ఇటీవల వెలువడిన సిఏ (చార్టెడ్ అకౌంట్) ఫలితాల్లో హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన చేరాల సిరి ఆలిండియా లెవెల్లో 35 వ ర్యాంకు

మిగతా 4వ పేజీలో..

# రెడ్డి కాంగ్రెస్ వర్సెస్ బీసీ కాంగ్రెస్

హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు, ఆధిపత్య పోరు, వర్గ విభేదాలు, సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ వార్ ఇలాంటివన్నీ సర్వసాధారణమే. ఇవి లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పాలిటిక్స్ ఊహించలేం. ప్రతిపక్షంలో ఉన్నా , అధికారం చేతికొచ్చినా తీరు మాత్రం సేమ్ టూ సేమ్. తాజాగా గ్రూపు రాజకీయాలు కాస్త ప్రక్కకు జరిగి ఇప్పుడు బిసి వర్సెస్ రెడ్డి సమాజిక వర్గం పేరుతో విమర్శల దాడి పెరిగింది. ఏదో అలవోకగా వచ్చిన మాటలంటే కాదు , కాంగ్రెస్ లో జమానా కాలం నుండి ఉండికూడా వాళ్లు మాట్లుతున్న మాటలు వింటుంటే ఇందేందిరా భయై కాంగ్రెస్ లొల్లి అనకతప్పడంలేదు. ఎందుకిలా ఒక్కరి తరువాత ఒకరు అన్నట్లు బిసి నేతలు కాంగ్రెస్ లో రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారనేది కోటి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. నిన్నగాక మొన్న తీన్మార్ మల్లన్న బిసి బహిరంగ సభలో రెడ్డి సామాజికవర్గంపై అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి చివరి రెడ్డి సిఎం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే 2028 ఎన్నికల్లో తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి కాబోతున్నాడంటూ , బిప్ సౌండ్స్ వేయాల్సిన పదజాలంతో రెడ్డిసామాజిక వర్గంపై రెచ్చిపోయారు. కులగణన పేరుతో 42లక్షల మంది బిసిలను చంపేస్తారా, లెక్కలోనే లేకుండా చేస్తారా అంటూనే 16లక్షల మంది ఓసీ జనాభా ఎలా పెరిగారంటూ ప్రశ్నించారు.కులాల మధ్య చిచ్చురేపుతున్న నోటి దూల వెనుక వ్యూహం ఇదేనారేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన కులగణన సర్వేనే తగులబెట్టి, అది ఓ చెత్త సర్వే అంటూ రెచ్చిపోయారు. ఇలా బిసిలను ఐక్యం కావాలంటూనే రెడ్డి సామాజిక వర్గంపై చెలరేగిపోయారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న. బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అదేపనిగా ప్రభుత్వతీరును ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ మనసు దోచుకున్న మల్ల, రేవంత్ రెడ్డి సహకారంతో పార్టీలోకి ఎంట్రీ ఇవ్వడం, ఎమ్మెల్సీగా గెలవడం జరిగింది. ఒక్క మాటలో చెప్పాలంటే మల్లన్న రాజకీయ భవిష్యత్ కు మార్గం చూపింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రోత్సాహం. మరి ఇప్పుడు ఎందుకిలా రెడ్డి సమాజికవర్గం పై కత్తులు నూరుతున్నాడనేది అంతుచిక్కడంలేదు. ఒకవేళ రేవంత్ వ్యూహంలో మల్లన్న దూకుడు భాగమైతే అది రెడ్డి వర్గాన్నె ఎందుకు టార్గెట్ చేస్తారు. అలా చేయడం ద్వారా బిసిలు కాంగ్రెస్ కు మరింత దగ్గరవుతారని ఇలా సొంత ఇంట్లో కులం మంట పెట్టి చలికాచుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దశాబ్దాలుగా రెడ్డి పాలన ,పెత్తనం ఇక చాలు, బిసిల ఓట్లు ఎలాగో ఎక్కువ , మనం అధికారం రావడానికి? ఏం తక్కువ అనుకుని ముందుకు దూసుకుపోతున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. ఇలా సొంత పార్టీలో మల్లన్న రేపిన కులం కుంపటి ఎంతరకూ కాంగ్రెస్ కు మేలు చేస్తుందో చూడాలి. ఇదిలా ఉంటే తాజాగా మరో బిసి సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ సైతం, కాంగ్రెస్ పార్టీలో కొందరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు తన రాజకీయ భవిష్యత్ కు దెబ్బకొట్టారని తీవ్ర ఆరోపణలు చేసారు.ఏకంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానా రెడ్డి అంటూ పేర్లు ప్రస్తావించి మరీ రెడ్డి సామాజిక వర్గంపై సంచలన వ్యాఖ్యలు చేసారు.యాదవులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వరా అంటూ నిలదీశారు.రాహుల్ గాంధీ గట్టిగా చెబితేనే కులగణనకు ఈ రెడ్డి నేతలు ఒప్పుకున్నారని, లేదా కులగణన కూడా జరిగేదికాదంటూ మరో అడుగు ముందుకేసి సొంత పార్టీలో రెడ్డినేతలను రచ్చకీడ్చారు. సాధారణంగా వివాదాలకు ఆమడదూరంలో ఉండే అంజన్ కుమార్ యాదవ్ , ఒక్కసారిగా రెడ్డినేతలపై కత్తులు దూయడం వెనుక కారణాలేంటి..? ఈ ఇద్దరు నేతల మాటల తూటలచాటున దాదిన రాజకీయ వ్యూహంపై సర్వత్రా చర్చనడుస్తోంది. అంజన్ కుమార్ యాదవ్ దాదాపు రాజకీయాలకు దూరమైపోయారు అనుకున్న సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అవునన్నా, కాదన్నా రేవంత్ నాయకత్వంలో తన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ ఎంపీగా ప్రాధాన్యత దక్కింది. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కూడా రేవంత్ కు అత్యతంత సన్నిహితుల్లో ఒకరు, తాను నమ్మిన కోర్ టీమ్ లో ఒకడు . మల్లన్న సైతం రేవంత్ తో సన్నిహితింగానే మెలుగుతున్నారు. బిఆర్ ఎస్ పై ప్రజావ్యతిరేకత కలగడంలో కీలకంగా వ్యవహరించారు. రేవంత్ సపోర్టుతో ఎమ్మెల్సీ అయ్యారు. ఇలా రెడ్డివర్గంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్న ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలూ రేవంత్ కు సన్నిహితులే. మరెందుకు ఇలా ఆ సామాజివర్గాన్నే రెచ్చగొడుతున్నారనేది వెనుక పెద్ద వ్యూహావేం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి.బిసి కాంగ్రెస్,వర్సెస్ రెడ్డి కాంగ్రెస్ గా వేరుచేయడంతో మొదలై బిసిలకు ప్రాధ్యాన్యత ఇచ్చేలా చేస్తూ, తమ కాంగ్రెస్ సాధించిన ఘనతగా తిరిగి కాంగ్రెస్ కు బిసిలను ఫిక్స్ ఓగ్ బ్యాంక్ గా మార్చాలనేది రేవంత్ వ్యూహం లో భా?గమంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇలా బిఆర్ ఎస్ కు బిసిలు మరలకుండా కాంగ్రెస్ తో ఉండేలా , రేవంత్ అండతోనే ఇలా బీసి నేతలు రెడ్లపై రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# కృష్ణమ్మ చుట్టూ అన్నీ రాజకీయ రభసలే..!



హైదరాబాద్ : కృష్ణా నదిలో నీళ్లు తక్కువ, దానిమీద కట్టిన ప్రాజెక్టులు ఎక్కువ. గోదావరి నదిలో నీళ్లు ఎక్కువ.. ప్రాజెక్టులు తక్కువ. అందుకే జల వివాదాలూ తక్కువే. గోదావరి విషయంలో తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌తో పెద్దగా నీళ్ల పంచాయతీ లేనే లేదు. కానీ.. కృష్ణానదితోనే వచ్చింది గొడవంతా. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కల్పించుకున్నా.. కృష్ణవేణి చెంత రాజకీయ మంటలు మాత్రం చల్లారలేదు. నీటి జాడ లేక బావులన్నీ ఎండమావులౌతుంటే బతుకులన్నీ ఎండిపోతుంటే.. వేసవి సీజన్ ముంచుకొచ్చి నడినెత్తిన కూర్చుంటానంటుంటే.. సాగు–తాగు నీళ్ల అవసరాలు గుర్తుకొచ్చి నదీజలాల వాటాలపై సీరియస్‌గా దృష్టి పెట్టాయి రెండు తెలుగు ప్రభుత్వాలు.రెండురాష్ట్రాల మీదుగా సాగుతున్న కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్ల వాటాలు తేలక.. తెలుగురాష్ట్రాల మధ్య నిప్పులు కురుస్తూనే ఉన్నాయి. వివాదాల పరిష్కారం కోసం కెఆర్‌ఎంబీ, జీఆర్‌ఎంబీ పేర్లతో మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసినా.. అవన్నీ ఉన్నా లేనట్టు.. ఉత్సవ విగ్రహాలుగానే మిగిలిపోతున్నాయి. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలను వాళ్లు ఏకరూవు పెట్టుకుంటూ.. వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో ఓటు బ్యాంకులు సడలిపోకుండా అతి జాగ్రత్తపడుతూ.. చివరాఖరికి సమస్యను సమస్యగానే ఉంచేశారు. తెలంగాణ గడ్డ మీద నీటి కటకట తీవ్రస్థాయిలో ఉంది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో తాగునీటి అవసరాలు తీరనేలేదు. దీంతో సహజంగానే కృష్ణా నదీజలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పుడే కాదు.. ఖరీఫ్, రబీ సీజన్లు మొదలయ్యే వేసవికాలం వస్తుందంటే చాలు ఏటా ఇవే టెన్షన్లు. కెఆర్‌ఎంబీ దగ్గర పంచాయతీలతో రెండు రాష్ట్రాల మధ్య అగాధం పెరుగుతూనే ఉంది.. ఎందుకు? ఒక్కో 'వాటర్ ఇయర్'లో 66:34 నిష్పత్తితో 512–299 టీఎంసీల చొప్పున క్రిష్ణనీళ్లను ఏపీ–తెలంగాణ రాష్ట్రాలు పంచుకోవాలి. ఇదీ విభజన తర్వాత జనాభా ప్రాతిపదికన 2015లో కుదిరిన ఒప్పందం. కాకపోతే.. ఈ డీల్ మాకు ఓకే కాదంటూ తెలంగాణ రాష్ట్రం పేచీ పెడుతూ రావడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. అప్పట్లో ఒక్క సంవత్సరం కోసం రాసుకున్న తాత్కాలిక డీల్ అది.. నిజానికి 71:29 దామాషాలో నీటి వాటాలు కేటాయించాలని వాదిస్తోంది తెలంగాణ. కనీసం ఫిఫ్టీ–ఫిఫ్టీ నిష్పత్తిలో క్రిష్ణమ్మ నీళ్లను పంచాల్సిందే అని మొండికేస్తోంది తెలంగాణ.ఇటీవల నెలరోజుల గ్యాప్‌లో నాలుగుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సంప్రదింపులు జరిపినా.. పంపకాల సమస్య కొలిక్కిరాలేదు. పైగా.. కొత్త సమస్యలు ఎదురవ్వడంతో మీరూ మీరూ కూర్చుని మాట్లాడుకోండి.. న్యాయబద్ధంగా వాటాలు పంచుకోండి అంటూ చేతులెత్తేసింది. నీటివాటాలే కాదు.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల భద్రత.. ఏపీలో ఏర్పాటు కాబోయే కార్యాలయం.. ఇలా వేటికవే ఎడతెగని సమస్యలు. అఖిలపక్షం వేసుకుందాం.. ఢిల్లీకి బండి కట్టుకుందాం.. కేఆర్‌ఎంబీతో కొట్లాడదాం.. అవసరమైతే మోదీ ఇంటి దగ్గరే సిట్టింగేద్దాం.. అని అపోజిషన్ పార్టీ ఎక్కితొక్కేస్తుంటే ఉక్కిరిబిక్కిరవుతోంది రేవంత్ సర్కార్. అటు.. ఏపీ చాటుమాటుగా లెక్కకు మించి నీళ్లను వాడుకుంటోందనేది తెలంగాణ మోపుతున్న మరో అభియోగం. చంద్రబాబు ప్రభుత్వం నీళ్లను తరలించుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఫిడేల్ వాయిస్తున్నారంటూ సెటైర్ల తాకిడిని పెంచింది గులాబీ దండు.కృష్ణానదిలో నీళ్ల వాడకం లెక్క పక్కాగా తేలాలంటే టెలిమెట్రీ పరికరాలు అమర్చాలన్న డిమాండ్లు కూడా వినిపించాయి. అయినా.. తమ వాదనలను కేఆర్‌ఎంబీ పెడచెవిన పెడుతోందని.. ఏపీకి వత్తాసు పలుకుతోందని, పైనుంచి కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని తెలంగాణ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ విధంగా బీజేపీ కూడా కార్నర్ అవుతోంది. కానీ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి నాటకాలాడుతున్నాయని, క్రిష్ణమ్మ నీళ్లను అప్పనంగా ఏపీకి సమర్పించారని రివర్స్‌లో కొడుతోంది కమలం పార్టీ. మీ రాజకీయాల్లోకి మమ్మల్ని లాగొద్దు మేస్టారూ.. అంటూ వ్యూహాత్మక మౌనం పాటిస్తోంది ఏపీ సర్కార్.రెండు రాష్ట్రాల మధ్య ఇలా నీళ్ల లొల్లి పీక్స్‌కి చేరుకున్నా.. కృష్ణా రివర్ బోర్డు పెద్దలు దిక్కులు చూస్తున్నారు. ప్రతి 15 రోజులకొకసారి సమావేశమై నీటి వినియోగాన్ని సమీక్షించుకుందామంటూ.. వీళ్లను దేవుడే కాపాడాలి.. అని సణుక్కుంటూ.. ఇప్పటికింతే అని సమావేశాన్ని వాయిదా వేసి చక్కా వెళ్లిపోయారు ఛైర్మన్‌సారు. వీళ్లిద్దరి నీళ్ల కొట్లాటతో ఆయన తలబొప్పి కట్టడం ఇది పధ్నాలుగోసారనుకుంటా..!విభజన చట్టం ప్రకారం.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేతృత్వంలో.. ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి.. దానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అని పేరు పెట్టి.. మార్గదర్శకాలు రాసిచ్చి కూర్చుని మాట్లాడుకోండయ్యా అంటే.. ఇక్కడ ఎవరికి వారే యమునా తీరే. దీంతో.. ఏ ఏటికాయేడు కృష్ణానదీ జలాల పంపకం సంక్లిష్టంగానే మారుతూనే ఉంది. దశాబ్దం గడిచినా.. ముఖ్యమంత్రులు మారినా చిక్కుముళ్లు వీడింది లేదు.తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిందే నీళ్లు నిధులు నియామకాల కాన్సెప్ట్ మీద. ఇందులో మొదటిది నీళ్లు. విభజన జరిగితే నీటి యుద్ధాలు ఖాయమని, మనతో మనమే కొట్లాడుకుంటామని అప్పట్లో అసెంబ్లీ వేదికగా సీఎం హోదాలో కిరణ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు.. ఏటా వేసవి సీజన్ రాగానే రెండు రాష్ట్ర ప్రభుత్వాల చెవుల్ని ఇప్పటికీ తూట్లు పొడుస్తున్నాయి.శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లపై పట్టు కోసం రెండు రాష్ట్రాలూ ఇప్పటికీ కయ్యిమాడుతూనే ఉన్నాయి. 2023 డిసెంబర్ ఫస్ట్‌వీక్‌లో సాగర్ డ్యామ్‌పై హైపర్ టెన్షన్ సీన్లు మర్చిపోదామన్నా మర్చిపోలేం. అట్నుంచి వెయ్యిమంది, ఇట్నుంచి వెయ్యిమంది పోలీసుల్నేసుకుని.. ఇరిగేషన్ అధికారులు బాహాబాహీ తలబడ్డ యాక్షన్ సీక్వెన్స్ అది. నీళ్ల వాటా విషయంలో కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఇప్పుడు రేవంత్.. ఒక్కోసారి వైఎస్ఆర్‌ని కూడా సీన్లోకి తీసుకొచ్చి కృష్ణా జలాల వివాదాన్ని జఠిలం చేస్తూనే ఉన్నాయి పొలిటికల్ పార్టీలు. ఎన్నికలొచ్చిన ప్రతీసారీ ఇదొక ప్రచారాస్త్రంగా కూడా మారుతోంది. రాయలసీమ ఎత్తిపోతలకు తెలంగాణ ససేమిరా అంటే.. పాలమూరు, దిండి ప్రాజెక్టుల మీద ఏపీ సర్కార్ చెయ్యడ్డం పెట్టడంతో.. గతంలో కూడా కేఆర్‌ఎంబీ మీటింగులు హీటెక్కాయి. ఏటా వేసవిలో నీటివాటాలపై జగన్, కేసీఆర్ ప్రభుత్వాధినేతలుగా ఉన్నప్పుడూ రాజీ కుదిరింది లేదు,2021లో కూడా కృష్ణా జలాల పంపకాలపై రెండు రాష్ట్రాల మధ్య లేఖల యుద్ధం జరిగింది. కృష్ణా జలాలను చెరి సగం పంచాలని తెలంగాణ, రెండో ట్రైబ్యునల్ ఆదేశాల మేరకే పంపకాలు జరగాలని ఏపీ.. గట్టిగా వాదించాయి. ఉమ్మడి ప్రాజెక్టుల్లో కూడా నీటి వాటాలు ప్రాజెక్టుల వారీగా జరగలేదని కేఆర్‌ఎంబీ దృష్టికి తీసుకెళ్లింది ఏపీ సర్కార్. శ్రీశైలం నుంచి చెన్నైకు, సాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీటి కోసం మాత్రమే నీళ్లను తీసుకునేందుకు వెసులుబాటు ఉందని, మిగతాదంతా పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరింది ఏపీ. నాలుగేళ్లు గడిచినా.. తెలంగాణ కోరుతున్న ఫిఫ్టీ–ఫిఫ్టీ డిమాండ్ ముందుకు జరగడం లేదు.మహారాష్ట్రలో పుట్టి తూర్పు దిశగా పయనించి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలిసే కృష్ణానది.. నాలుగు రాష్ట్రాల నీటి అవసరాలకు ఆసరానిస్తోంది. ఆ మేరకు వివాదాలకూ తావిచ్చింది. 70 ఏళ్లకిందట 2060 టీఎంసీలున్న కృష్ణా జలాల పంపకం దగ్గర నాలుగు రాష్ట్రాల మధ్య లడాయి ముదిరింది. పరిష్కారం కోసం రెండు సార్లు ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. ట్రిబ్యునళ్లను దాటి సుప్రీంకోర్టు దాకా వెళ్లింది కృష్ణా జలాల వివాదం. అది గతం.2014లో ఆంధ్రప్రదేశ్ విడిపోయి.. కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జల జగడం 2.0 మొదలైంది. మా రాష్ట్రం సంగతేంటి అని తెలంగాణ నిలదియ్యడంతో.. కొత్తగా గైడ్‌లైన్స్ రాసుకోవాల్సి వచ్చింది. ప్రాజెక్టుల వారీగా రెండు రాష్ట్రాలకూ నీటి కేటాయింపులు జరగాలని, నీటి విడుదలకూ ప్రొటోకాల్స్ సిద్ధం చేయాలని, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ఛైర్మన్‌గా ఒక ఎపెక్స్ కమిటీని వేయాలని ప్రతిపాదించింది విభజన చట్టం.అప్పటి కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఛైర్మన్‌గా ఏర్పాటైన అపెక్స్ కమిటీ అపెక్స్ కమిటీ తొలి సమావేశం 2016లో జరిగింది. నాలుగేళ్ల తర్వాత రెండోసారి సమావేశమైంది. రెండురాష్ట్రాల నదీజలాల చాప్టర్‌లో అది కీలక పరిణామం.ఇలా కొన్ని బలమైన ప్రపోజల్స్ పెట్టారు ఏపీ సీఎం జగన్. వీటన్నిటికంటే ముఖ్యమైనది నీటి వాటాల పంపకం. 2015 జూన్‌లో జరిగిన ఒప్పందం ప్రకారమే నీటి పంపకాలు జరగాలి.. దీన్ని కృష్ణా బోర్డు అమలుచేయాలి.. అని గట్టిగా చెప్పారు జగన్. ఇటు.. తెలంగాణ వైఖరి కూడా అంతే కఠినంగా ఉంది. రాయలసీమ ఎత్తిపోతల, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుల్ని వెంటనే నిలిపెయ్యాలన్నది అప్పట్లో కేసీఆర్ పెట్టిన ప్రధాన డిమాండ్. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను తమకే అప్పగించాలన్నది మరో మెలిక. కృష్ణా బోర్డు ఏపీకి మద్దతుగా, తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ఆరోపించడం ద్వారా.. అప్పట్లోనే కయ్యానికి సై అన్నారు కేసీఆర్.కృష్ణా, గోదారి జలాల విషయంలో రెండు రాష్ట్రాలదీ చెరో దారి. ముఖ్యంగా నీటి పంపిణీ మీద కేఆర్‌ఎంబీ, జీఆర్‌ఎంబీలకు పూర్తి అధికారం ఉంటుందని, బోర్డుల అనుమతి లేకుండా ఎవ్వరూ ఏమీ చెయ్యొద్దని కేంద్రప్రభుత్వం సూచించింది. ఇలా.. నీటి వాటాలపై నాలుగేళ్ల కిందట పడ్డ పీటముడి ఇప్పటికీ విడిపోలేదు. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారి.. కొత్త ముఖ్యమంత్రులు వచ్చినా.. కృష్ణానదీ జలాల విషయంలో రాజీ కుదరలేదు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కోరిక మేరకు.. కేఆర్‌ఎంబీ ప్రత్యేకంగా సమావేశమైనా.. పరిష్కారం దిశగా అడుగులు పడలేదు.నీటివాటాలు తేలకుండా కేఆర్‌ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత జరిగిందని, ఒక్క సంవత్సరం కోసం చేసుకున్న ఒప్పందాన్ని పదేళ్ల తర్వాత కూడా కాంగ్రెస్ కొనసాగించిందని.. దీంతో సమస్య మరింత క్లిష్టమైందని వాదిస్తోంది బీఆర్ఎస్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారం లేకపోతే కృష్ణానది నీటివాటాలు తేలడం అసాధ్యమని తేలిపోయింది. కానీ.. నీళ్లను పరిమితికి మించి వాడుకుంటోందని, కేంద్రప్రభుత్వాన్ని మేనేజ్ చేస్తూ కేఆర్‌ఎంబీని తమకు అనువుగా మలుచుకుంటోందని తెలంగాణ వైపు నుంచి తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఏపీ వైఖరి ఎలా ఉండబోతోంది అనేది మెగా సస్పెన్స్. రెండురాష్ట్రాల మధ్య ఈ చిక్కుముడి వీడాలంటే ఇటువంటి సమ్మర్ సీజన్లు ఇంకా ఎన్ని పోవాలో మరి..!

# జగన్ పై కోర్టుకు విజయమ్మ

హైదరాబాద్ : వైఎస్ జగన్మోహన్ రెడ్డికిమరో షాక్ తగిలింది. రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తుల వ్యవహారంలో మరో భారీ ట్విస్ట్. పల్నాడు జిల్లాలోని వివాదాస్పద సరస్వతీ పవర్ వాటాలకు సంబంధించి గతంలో వైయస్ జగన్ హైదరాబాదులోని జాతీయ కంపెనీల లా ట్రిబ్యునల్ లో దాఖలు చేసిన పిటిషన్ పై స్పందించిన తల్లి వైయస్ విజయమ్మ తాజాగా షాక్ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆయన భార్య భారతికి ఇది ఇబ్బందికరమే. ఈ వివాదంలో షర్మిలకు ఊరట దక్కే విధంగా విజయమ్మ కోర్టులో తన అభిప్రాయాన్ని చెప్పేశారు. షర్మిలకు ఇది ఉపశమనం కలిగించే విషయం.తాజాగా జగన్మోహన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై తన అభిప్రాయాన్ని చెప్పారు విజయమ్మ సరస్వతీ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వాటాల కొనుగోలు, గిఫ్ట్ డిడ్ ద్వారా వచ్చిన వాటాలన్నీ గతంలో తన పేరు పైనే బదలాయించినట్లు విజయమ్మ కోర్టుకు తెలిపారు. అందుకే సరస్వతీ పవర్ వాటాలపై ఉన్న అన్ని హక్కులు తనకే ఉన్నాయని చెప్పుకొచ్చారు. 99.75% వాటాలు తన పేరుతోనే ఉన్నాయని.. జగన్ తో పాటు భారతీయులకు వాటాలు లేవని తేల్చి చెప్పేశారు. దీంతో ఇది జగన్మోహన్ రెడ్డికి షాప్ ఇచ్చే అంశమే. తన కుమార్తె షర్మిల తో ఉన్న రాజకీయ వివాదాల కారణంగానే అన్యాయంగా తల్లినైన తనను కోర్టులో నిలబెట్టారని విజయమ్మ వాపోయారు. వాటాల బదలాయింపు అక్రమం అంటూ పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. అందుకే పిటిషన్లు కొట్టేసి.. తప్పుడు మార్గంలో ఆలోచించిన వారికి భారీ పెనాల్టీ విధించాలని కోర్టుకు విజయం కోరడం విశేషం.2021లో సరస్వతీ పవర్ లోని 46.71 లక్షల వాటాలను సండూర్ కంపెనీ, 71.50 లక్షల వాటాలను క్లాసిక్ రియాలిటీ కలిపి మొత్తం.. 1.21 కోట్ల వాటాలను తనకు విక్రయించిన విషయాన్ని గుర్తు చేశారు విజయమ్మ. అలాగే జగన్ 74.26 లక్షల వాటాలు, భారతి 40.50 లక్షల వాటాలు తనకు గిఫ్ట్ డిడ్ కింద బదిలీ చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. దీని ప్రకారంగ తేదాది 14న తనకు వాటాలు బదిలీ అయ్యాయని చెప్పారు. దీనిని సరస్వతి పవర్ బోర్డ్ కూడా ఆమోదించి తనను సభ్యురాలిని చేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. కాబట్టి కంపెనీలో 99.75% వాటా ఉన్న తనను కుటుంబ కారణాలతో ప్రశ్నించడం కుదరదని కోర్టు ముందు తేల్చి చెప్పారు.కుమారుడు జగన్మోహన్ రెడ్డి విషయంలో విజయమ్మ రాజీ పడినట్లు వార్తలు వచ్చాయి. పిల్లలిద్దరి మధ్య సర్దుబాటు చేసే ప్రయత్నంలో ఉన్నట్లు కూడా ప్రచారం నడిచింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో విజయమ్మ తిరిగి యాక్టివ్ అవుతారని కూడా టాక్ నడిచింది. కానీ ఆమె కోర్టును సంప్రదించడంతో అటువంటిదంతా ప్రచారం అని తేలిపోయింది. కుమార్తె షర్మిల వైపే నని స్పష్టత వచ్చింది.

# గ్రామీణ శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యత

రాయచోటి : వ్యవసాయం మరియు గ్రామీణ శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి ఆంజనేయులు తెలిపారు. రాయచోటి పట్టణంలోని ఎన్జీవో హాలులో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో... భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పోస్ట్ బడ్జెట్ వేబినార్ వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలైన కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా వ్యవసాయ రుణ సదుపాయ కల్పన, నాలుగు శాతం సవరించిన వడ్డీ రాయితీ పథకం ద్వారా వ్యవసాయ రుణాలను రైతులకు అందుబాటులోకి తేవడం, రూ. రెండు లక్షల బంధన్ రహిత రుణం, వ్యవసాయం ఉద్యానవనం పశుసంవర్ధకం మత్స్య పరిశ్రమల కోసం రుణ పరిమితిని రూ.3 లక్షల నుంచి 5 లక్షలకు పెంపు, వ్యవసాయ స్వల్పకాలిక రుణం 2029–30 నాటికి రూ.20 లక్షల కోట్లకు చేరుకోవాలని లక్ష్యం తదితరాలపై గౌరవ ప్రధానమంత్రి వర్చువల్ గా కార్యక్రమంలో వివరించడం జరిగింది. అలాగే నాబార్డ్, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సందేశాలను రైతులకు వివరించారు. ఈ వర్చువల్ సమావేశాన్ని తెలుగులో ఎల్డీఎం రైతులకు వివరించారు.అనంతరం జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రైతులు తక్కువ వడ్డీతో రుణాలు పొందే అవకాశం కలిగి, వ్యవసాయం అనుబంధ రంగాలలో పెట్టుబడులు పెంచుకోవడానికి సహాయపడతాయన్నారు. అంతేకాక ఎటువంటి హామీ లేకుండా రూ రెండు లక్షల వరకు పంట రుణాలు పొందడం, రాయితీ కలిగిన పంట రుణాల పరిమితిని మూడు లక్షల నుంచి 5 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందన్నారు. పంట రుణాలు కాకుండా పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, చేపల పెంపకం లకు కిసాన్ క్రెడిట్ కార్డు ఇస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ కే సతీష్ బాబు, అసిస్టెంట్ ఎల్డిఎం వన్నూరు భాష, నాబార్డు, ఆర్బిఐ ప్రతినిధులు, రైతులు, ఎన్జీవో సంఘాలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూవచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలందరికీ తాగునీటి సమస్య లేకుండా చూడాలని, మలేరియా డెంగ్యూ వంటి వ్యాధుల వ్యాప్తి జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. వెలగపూడి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వేసవికాలం దృష్ట్యా తాగునీటి సరఫరా, వివిధ రకాల వ్యాధుల వ్యాప్తి, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, ఎమ్మెస్ఎంఇ సర్వే, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూమార్చి నుండి వేసవికాలం మొదలవుతున్నందున అన్ని గ్రామాలు మరియు పట్టణాలలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరా జరగాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ గురించి మాట్లాడుతూ అన్న క్యాంటీన్లు, ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టేషన్ల నిర్వహణ, ముఖ్యమైన దేవాలయాల నిర్వహణ, పింఛన్ల పంపిణీ, తదితర అంశాలపై లబ్ధిదారుల నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా తీసుకున్న అభిప్రాయాలపై సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారిని ఆదేశించారు. నీటి పరీక్షలు ఎక్కువగా నిర్వహించి జిల్లాలో మలేరియా డెంగ్యూ వంటి వ్యాధుల వ్యాప్తి జరగకుండా చూడాలని డిఎంహెచ్వోను ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, సిపిఓ వెంకట్, రాయచోటి మున్సిపల్ కమిషనర్ వాసు, పిడి డిఆర్డిఏ, పిడిఐసిడిఎస్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ, ఎస్పీడీసీఎల్ ఎస్ ఇ, డిపిఓ, తదితర అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు యూడిఐడి నెంబర్ జనరేట్ చేయాలి

## -సెర్ఫ్ సిఈఓ దివ్యదేవరాజన్

**నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూడిఐడి కార్డు దరఖాస్తు**

**సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి దివ్యాంగులకు డి.ఆర్.డి.ఓ లు యూ.డి.ఐ.డి జనరేట్ చేయాలి**

**యూ.డి.ఐ.డి కార్డుల దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగపడుతాయి**

**సోలార్ విద్యుత్ ప్లాంట్ల డి.పి.ఆర్. లను తయారు చేయాలి**

యూనిక్ డిసేబులిటీ ఐ.డి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సెర్ఫ్ సిఈఓ. కరీంనగర్ : ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని సెర్ఫ్ సీఈవో దివ్యదేవరాజన్ అన్నారు. శనివారం సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. సెర్ఫ్ సి ఈ ఓ దివ్యదేవరాజన్ మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతం తో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్‌పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అంధులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28,2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు.జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు , సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డి.పి.ఆర్.లను తయారు చేయాలని సి ఈ ఓ సూచించారు. వ్యవసాయ న్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసుం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్న చిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు.

## భర్త హత్యకు సుపారీ.. డాక్టర్ మృతి

హైదరాబాద్ : వరంగల్ జిల్లాలో సంచలనం రేపిన డాక్టర్ హత్యాయత్నం కేసు విషాదాంతమైంది. లవర్‌తో కలిసి డాక్టర్ భార్య సుపారీ ఇచ్చి మరీ భర్తను హత్య చేయించింది. ఆమె ప్రియుడు, అతడి ఫ్రెండ్ కలిసి చేసిన హత్యాయత్నంలో తీవ్రంగా గాయపడిన డాక్టర్ సుమంత్ రెడ్డి వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వరంగల్ లోని వాసవి కాలనీలో ఉంటున్న డాక్టర్ సుమంత్ రెడ్డి 2016లో ఫ్లోరా మరియాను వివాహం చేసుకున్నారు. కాగా, వీరిది లవ్ మ్యారేజ్. 2018లో డాక్టర్ సుమంత్ రెడ్డి తన భార్యతో పాటు బంధువుల విద్యాసంస్థలు చూసుకునేందుకు సంగారెడ్డికి షిఫ్ట్ అయ్యారు. సుమంత్ రెడ్డి ఓ పీహెచ్సిలో కాంట్రాక్టు మెడికల్ ఆఫీసర్‌గా చేరగా, ఫ్లోరా టీచర్ జాబ్ చేసింది. ఈ క్రమంలో సంగారెడ్డిలో జిమ్ కు వెళ్తున్న ఫ్లోరాకు అక్కడ ట్రైనర్ శామ్యూల్‌తో పరిచయం ఏర్పడింది. అ పరిచయం వివాహేతర సంబంధంగా మారింది. ఈ విషయం భర్త సుమంత్ రెడ్డికి తెలియడంతో గొడవలు మొదలై తిరిగి వరంగల్ కు వెళ్ళిపోయారు. ఈ క్రమంలో 2019లో సోషల్ వెల్ఫేర్ కాలేజీలో లెక్చరర్ గా ఫ్లోరాకు జాబ్ వచ్చింది. ఆ తర్వాత పెంబర్తిలోని కాలేజీని రంగసాయిపేటకు మార్చారు. మరోవైపు భర్త ఎన్ని సార్లు చెప్పినా ఫ్లోరా మరియా ప్రవర్తనలో మార్పు రాలేదు. తాను లేని సమయం చూసి లవర్ శామ్యూల్‌కు ఇంటికి పిలిపించుకుంటున్న విషయం భర్త సుమంత్ రెడ్డికి తెలియడంతో దంపతుల మధ్య వివాదం మరింత ముదిరింది. తమ రిలేషన్ కు అడ్డుగా ఉన్నా భర్త సుమంత్ రెడ్డిని తొలగించుకోవాలని లవర్ శామ్యూల్‌తో కలిసి హత్యకు ఫ్లోరా ప్లాన్ చేసింది. ఇందుకోసం లక్ష రూపాయలు సుపారీ ఇచ్చింది. అందులో 50 వేలను సైబరాబాద్ లో ఏ ఆర్ కానిస్టేబుల్ గా చేస్తున్న తన ఫ్రెండ్ రాజ్ కుమార్ కు జిమ్ ట్రైనర్ శామ్యూల్ ఇచ్చాడు. డాక్టర్ సుమంత్ రెడ్డిని హత్య చేసి.. తమకు అతడి అడ్డు తొలగిస్తే ఇల్లు కూడా కట్టించి చేస్తానని శ్యాముల్ ఒప్పందం చేసుకున్నాడు.

**హాస్పిటల్ నుంచి వస్తుంటే దాడి..** ఫిబ్రవరి 20 తేదీన కాజీపేట ఆసుపత్రి నుంచి డ్యూటీ ముగించుకుని వస్తున్న డాక్టర్ సుమంత్ రెడ్డిని అడ్డుకున్నారు. మొదట సుత్తితో కారును బలంగా కొట్టారు అది గమనించి సుమంత్ ఆగి, కారు దిగాడు. తమ వెంట తెచ్చుకున్న సుత్తితో సుమంత్ రెడ్డి పై విచక్షణారహితంగా దాడి చేశారు. అతడు చనిపోయాడనుకుని శామ్యూల్, అతడి ఫ్రెండ్ రాజ్ కుమార్ అక్కడి నుంచి పరారయ్యారు. ఇది గమనించిన స్థానికులు డాక్టర్ ను వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ల సలహా మేరకు అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. కానీ సుమంత్ రెడ్డి పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు తిరిగి వరంగల్ కు తీసుకువచ్చారు.ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ డాక్టర్ సుమంత్ రెడ్డి చనిపోయాడు. కుమారుడిపై హత్యాయత్నంపై డాక్టర్ తండ్రి సుధాకర్ రెడ్డి ఇదివరకే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీలు పరిశీలించి నిందితులను గుర్తించారు. నిందితులు రాజకుమార్, శామ్యూల్ తోపాటు హత్యకు ప్లాన్ చేసిన డాక్టర్ భార్య ఫ్లోరాను గురువారం నాడు అరెస్టు చేశారు. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడన్న కారణంగానే డాక్టర్ హత్యకు ప్లాన్ చేసినట్లు నిందితులు అంగీకరించారు.

## నడ్డా వారసుడి కోసం రంగం సిద్ధం



న్యూఢిల్లీ : వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారం సాధించి, దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీకి నెక్స్ట్ బాస్ ఎవరనే ప్రశ్న ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. జేపీ నడ్డా తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరు వస్తారని ఆ పార్టీతో పాటు దేశ రాజకీయ వర్గాలన్ని ఎదురుచూస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 15 లోపు బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. బీజేపీ అధ్యక్షుడి ఎన్నికకు, 50 శాతం రాష్ట్రాలలో సంస్థాగత ఎన్నికలు తప్పనిసరి. దానికి ముందు, బూత్, మండల్, జిల్లా స్థాయిలకు ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం 36 రాష్ట్రాలలో 12 రాష్ట్రాలలో మాత్రమే ఎన్నికలు పూర్తయ్యాయి. కాబట్టి కనీసం ఆరు రాష్ట్రాలలో యూనిట్ చీఫ్‌ల ఎన్నికలు అవసరం. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు, బెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాంచ, గుజరాత్ రాష్ట్రాలలో బీజేపీ ఈ ప్రక్రియను వేగవంతం చేస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి ఎన్నికలు జరగ నున్న బీహార్‌లో ఎటువంటి మార్పు ఉండదు. అత్యున్నత పదవికి ప్రతిపా దిత పేర్లను సమర్పించాలని రాష్ట్ర ఇన్‌చార్జ్‌లను ఇప్పటికే పార్టీ అధిష్టానం కోరింది. ప్రస్తుతానికైతే ఏ ఒక్కరి పేరు కూడా బీజేపీ జాతీయ అధ్యక్షుడి రేసులో వినిపించడం లేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమించబడాలంటే.. కచ్చితంగా ఆ వ్యక్తికి ఆర్ఎస్ఎస్ ఆమోదం ఉండాల్సిందే. బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి, ఆ సిద్ధాంతాన్ని నమ్మి, పాటించే వ్యక్తికే బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి దక్కనుంది. 2019లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జేపీ నడ్డా పార్టీ బాధ్యతలను స్వీకరించారు. జనవరి 2020లో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన కంటే ముందు ప్రస్తుత కేంద్ర హోంమంత్రి అమిత్ షా బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఆయన నుంచి నడ్డా ఆ బాధ్యతలు స్వీకరించారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా నడ్డా పదవీ కాలాన్ని జూన్ 2024 వరకు పొడిగించారు. ఆ తర్వాత ఆయన ప్రభుత్వంలోకి ప్రవేశించడంతో, పార్టీ ఆయన తర్వాత ఎన్నికయ్యే అభ్యర్థుల కోసం చూస్తోంది. కానీ ఈ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. పార్టీలోని అగ్రనేతలు ఈ అంశంపై ఏకాభిప్రాయం సాధించాలని ఆశిస్తున్నారు. మరి చూడాలి ఎంతో పవర్ ఫుల్ పొజిషన్‌గా భావిస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరు వస్తారో. బీజేపీ జాతీయ అధ్యక్ష రేసులో పలువురి పేర్లు ఉన్నాయి. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, పార్టీ జనరల్ సెకెటరీ సునీల్ బన్సల్, అగ్రనేతలు ధర్మేంద్ర ప్రధాన్, భూపేందర్ యాదవ్, వినోద్ తావ్డే వంటి ప్రముఖులు ఉన్నారు. అయితే, అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎవరనేది నిర్ధారణ కాదు.

## ఎయిర్ పోర్టు పనులు పరుగులు





వరంగల్ : వరంగల్ వాసుల ఎయిర్ పోర్టు కల ఫలించబోతోంది. కేంద్రం అధికారికంగా మామునూరు ఎయిర్ పోర్టును పునరుద్ధరించడానికి ఆదేశాలు జారీ చేసింది. రన్ వే నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే చాలు... పనులు ప్రారంభిస్తారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణకు అవసరమైన నిధులను విడుదల చేసింది. ఇప్పటికే పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ సూచనల మేరకు భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల కిందటే మార్గదర్శకాలు జారీ చేసింది. ఆ మేరకు అధికారులు భూసేకరణ ప్రక్రియ కూడా ప్రారంభఇంచారు. మామూనూరులో ప్రస్తుతం ఎయిర్ స్ట్రిప్ ఉంది. తొలి దశలో చిన్న విమానాల రాకపోకలకు వీలుగా 253 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించింది. అదు కోసం రూ. 205 కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించారు. తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్ లోని అంతర్జాతీయ విమానాశ్రయం ఒక్కటే ఉంది. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా మరో 6 చోట్ల ప్రాంతీయ విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కారు కొన్నేళ్లుగా కసరత్తు చేస్తోంది. ఆ ఆరు ప్రాంతాలను ఏఏఐ అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై సుముఖత వ్యక్తం చేస్తూ.. ఇటీవల ప్రాథమిక నివేదిక ఇచ్చింది. ఈ మేరకు తొలి దశలో వరంగల్ లో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని పట్టుదలతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం... ఏఏఐ అధికారులతో కొద్ది నెలలుగా సంప్రదింపులు జరుపుతోంది. తాము సూచించిన అదనపు భూమిని కేటాయిస్తే నిర్మాణ వ్యవహారాలను మొదలు పెడతామని ఇప్పటికే లేఖలు రాశారు. ఇప్పుడు భూసేకరణ చివరి దశకు రావడంతో కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ జిల్లా మామునూరులో హైదరాబాద్ చివరి నిజాం 706 ఎకరాల విస్తీర్ణంలో ఎయిర్ స్ట్రిప్ నిర్మించారు. 1930లో భారత్ - చైనా యుద్ధ సమయంలో ప్రభుత్వ విమానాల హ్యాంగర్ గా దీన్ని వినియోగించారు. అప్పట్లో అతిపెద్ద రన్ వేగా గా కూడా ఈ విమానాశ్రయం గుర్తింపు పొందింది. ప్రస్తుతం దీనికి అదనంగా మరో 253 ఎకరాలు సేకరిసతున్నారు. విమానాశ్రయం నిర్మాణానికి 400 రూపాయల కోట్ల నుంచి 450 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భూమి మినహా మొత్తం కేంద్రమే భరిస్తుంది.శ్రీకాకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు కేంద్ర విమానయాన శాఖా మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరవతా తెలుగు రాష్ట్రాల్లో ఎయిర్ పోర్టుల పనులు జోరందుకుంటున్నాయి. ఈ క్రమంలో .. తెలంగాణలో వయబులిటి ఉన్న ఎయిర్ పోర్టులను వీలైనంత త్వరగా అందుబాటులోకి తేవాలని నిర్ణయించుకున్నారు. వరంగల్ ఎయిర్ పోర్టుకు మంచి డిమాండ్ ఉంటుందన్న అంచనాకు రావడంతో నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

డిసెంబర్ నాటికి పూర్తి... తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి మాత్రమే విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. పొరుగు రాష్ట్రాల్లో మూడు, నాలుగు చోట్ల విమానాశ్రయాలు అందుబాటులో ఉండగా.. తెలంగాణలో మాత్రం ఒక్కటే విమానాశ్రయం ఉంది. దీంతో తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. వరంగల్, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మించాలని ప్రతిపాదించి కేంద్రానికి పంపింది. ఇందులో వరంగల్ మామూనూరు ఎయిర్‌పోర్టుపై కీలక అప్డేట్ వచ్చింది. బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ (ఏఏఐ) నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత ఫైల్‌పై కేంద్ర విమానాయనశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శుక్రవారం సంతకం చేశారు. మామునూరులో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి మొత్తం 949.14 ఎకరాల భూమి అవసరం కాగా.. ఇప్పటికే 696.14 ఎకరాల భూమి సేకరించారు. మరో 253 ఎకరాలు కావాలని ఏఏఐ రాష్ట్ర ప్రభుత్వా?న్ని కోరింది. ఆ భూమిని సేకరించే ప్రక్రియ ప్రస్తుతం చురుగ్గా సాగుతోంది.మామునూరు బ్రౌన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఈ ఏడాది డిసెంబరులోగా విమానాలు నడిపించేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో టెర్మినల్ నిర్మాణానికి ఈ నెలలోనే డిజైన్లు తయారు చేయనున్నారు. అనందరం టెండర్లు పిలవాలని యోచిస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి తొలిదశ పనులు పూర్తిచేసి రాజధాని హైదరాబాద్ నగరంతో పాటు.. దక్షిణాదిలోని ప్రముఖ ప్రాంతాలకు విమానాలు నడిపించాలని టార్గెట్ పెట్టుకున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు ఇటీవల జిల్లా ఇంఛార్జ్ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు ఎయిర్‌పోర్టు పనుల పురోగతిపై పలుమార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులపైనా ఏఏఐతో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులకు కీలక సూచనలు చేశారు. ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే.. ఉమ్మడి కరీం నగర్, ఖమ్మం, నల్గొండ ప్రజలకు ఎయిర్ కనెక్టివిటీ సౌకర్యాలు మెరుగుపడనున్నాయి.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

■ ఎస్పీ శరత్ చంద్ర పవార్



**వేద న్యూస్, నల్లగొండ :**

నేటి నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేడు ఓ ప్రకటనలో తెలిపారు.నల్గొండ జిల్లాలో 57 పరీక్షా కేంద్రాలలో 28722 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలియజేశారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ యస్ యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్,చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు.పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు,వాలెట్లు, వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

## జనసేన ప్లీనరికి భూమి పూజ

పిఠాపురం : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా నిర్వహించేందుకు ఆపార్టీ పిఠాపురం వేదికగా భారీ ఏర్పాట్లు చేస్తోంది.. ఈక్రమంలోనే 14వ తేదిన పిఠాపురంలో నిర్వహించనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ భారీ సభకు సంబంధించి భూమి పూజ శనివారం మూడు గంటలకు చేస్తున్నారు.. ఈ ఏర్పాట్లపై జనసేన పీఏసీ ఛైర్మన్, సివిల్ సప్లై శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం పరిశీలించారు. కాకినాడ జిల్లాలోని చిత్రాడ-కాకినాడ రోడ్డులో ఉన్న ఎస్బీ వెంచర్ స్థలం వద్ద జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక తొలి ప్లీనరీ కావడంతో ఆవిర్భావ సభను భారీ ఎత్తులో నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు దిశగా జనసేన పార్టీ ప్రయత్నాలు షురూ చేసింది.. ఇందుకోసం చిత్రాడ వద్ద సుమారు 200 ఎకరాలకు పైబడిన ఖాళీ స్థలాన్ని ఎంపిక చేసి భూమి చదును పనులు చేపట్టారు. ఈ భారీ బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, జనసేన ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు ఎంపీలు సభకు హాజరవుతారు. దూర ప్రాంతాల నుండి వచ్చే మహిళలు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. అధినేత పవన్ కల్యాణ్‌తోపాటు పార్టీ ముఖ్యనేతలు, వీఐపీలు నేరుగా సభా స్థలికి వెళ్లేలా ఏర్పాట్లను చేస్తున్నారు.ఈ నెల 14న జరగనున్న భారీ బహిరంగ సభ విషయంలో ఏర్పాట్లన్నీ పక్కాగా నిర్వహించేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని మంత్రి మనోహర్ సూచించారు. ఆయన సభా ప్రాంగణాన్ని పరిశీలించిన క్రమంలోనే పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.. ప్లీనరీకు తరలి వచ్చే మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు..మొదట మూడు రోజుల పాటు ప్లీనరీ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో సభకు హాజరయ్యే వారి తాకిడి కొంత తగ్గే అవకాశం ఉంటుందనుకున్నారు.. అయితే ఈ సభను ఒక్కరోజుకే కుదిస్తూ పార్టీ అధినేత పవన్ నిర్ణయం తీసుకున్నారు. ఒకే రోజు భారీ సభ ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే సభ నిర్వాహణ కమిటీలు, పార్టీ పార్లమెంటరీ సమన్వయ కర్తలను నియమించారు.

## రేవంత్ ఢిల్లీ టూర్ పై రాజకీయం



హైదరాబాద్ : ప్రధాని మోదీని, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ తర్వాత పలు రకాల ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ఆరోపణ , ప్రత్యారోపణలు సాగుతున్నాయి. ప్రధాని ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడం కేంద్ర- రాష్ట్ర సంబంధాల్లో భాగమే. సమాఖ్య విధానంలో ఇది సాధారణమే. కాని కేంద్రంలో ఓ పార్టీ, రాష్ట్రంలో మరో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రధాని, ముఖ్యమంత్రి భేటీని రాజకీయ కోణంలో చూసే పరిస్థితి ఉంటుంది. అయితే ఏ పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి, మోదీని కలిశారు. ప్రధాని మోదీతో భేటి కి ముందు సీఎం రేవంత్ రెడ్డి మోదీ పై విరుచుకుపడిన పరిస్థితి. సాధారణ ఎన్నికల స మయంలోను, ఢిల్లీ శాసన సభ ఎన్నికల సమయంలో అప్పటి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ మాత్రమే ఓ రేంజ్ లో మోదీని టార్గెట్ చేసేలా విమర్శలు గుప్పించారు. ఆ తర్వాత అదే రేంజ్ లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని టార్గె చేసేలా గత కొద్ది రోజుల క్రితం మాట్లాడారు. కుల గణన విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ లక్ష్యంగా టార్గెట్ చేస్తే, రేవంత్ రెడ్డి మాత్రం ఏకంగా ప్రధాని మోదీ లక్ష్యంగా విమర్శలు చేశారు. మోదీ అసలు బీసీనే కాదని, లీగల్లీ కన్వర్టడ్ బీసీ అని వాఖ్యానిస్తూ మోదీని అగ్ర వర్ణ నాయకుడిగా అభివర్ణించారు. ఆయన పుట్టింది అగ్రకులంలోనే అంటూ, తాను 2001లో ముఖ్యమంత్రి అయ్యాక బీసీగా తన కులాన్ని మార్చుకున్నారని దుయ్యబట్టారు. బీసీ సర్టిఫికెట్ ఉన్నా, బీసీల పట్ల మోదీకి తీవ్ర వ్యతిరేకత ఉందని రేవంత్ చెప్పారు. దేశంలో బీసీ లెక్కలు తీయకుండా మోదీనే అడ్డుపడుతున్నట్లు చెప్పుకొచ్చారు సీఎం రేవంత్. అంతే కాదు, రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వడం లేదని వివక్ష చూపుతున్నారని విమర్శించారు. ఇలా రేవంత్ రెడ్డి మోదీని బీసీల వ్యతిరేకిగా అదే రీతిలో తెలంగాణ ప్రాంతానికి వ్యతిరేకిగా టార్గెట్ చేస్తూ మాట్లాడిన పరిస్థితి. రాష్ట్ర మీడియాతో పాటు, జాతీయ మీడియా కూడా రేవంత్ కామెంట్స్ ను పెద్ద ఎత్తున కవర్ చేయడం విశేషం. 6 నెలల్లో ప్రభుత్వం పడిపోతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ గత ఆరేడు రోజుల క్రితం సంచలన ప్రకటన చేశారు. క్యాబినెట్ లోని టాప్ ఐదుగురు మంత్రులు మాత్రమే సంతోషంగా ఉన్నారని, వారికి మాత్రమే ప్రభుత్వంలో పనులు జరుగుతున్నాయని మిగతా వారంతా అసంతృప్తితో ఉన్నారన్న వ్యాఖ్యలు చేశారు. ఇక చాలా మంది ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని, వారిలో కొద్ది మంది ఫాం హౌస్ లో ఇటీవలే సమావేశమయ్యారని చెప్పడం ఇవన్నీ చూస్తే తెలంగాణలో ఏదో జరుగుతుందన్న అనుమానాలు రెకెత్తించేవే. అదీ కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ నోట ఇలాంటి మాటలు రావడం అంత ఆషామాషీగా మాట్లాడిన మాటలే కావని, అలాంటి పరిస్థితి ఎంతో కొంత కాంగ్రెస్ సర్కార్ లో ఉండోచ్చన్న చర్చ సాగుతోంది. అయితే ఇది ఓ మంత్రి పై అసంతృప్తితో నలుగురైదుగురు ఎమ్మెల్యేలు సమావేశం అయితే అదేమి పెద్ద విషయం కాదని కాంగ్రెస్ చెబుతున్నా ఇవి ప్రమాద ఘంటికలేనన్నది స్పష్టం. ఇలాంటి సంచలన వ్యాఖ్యల అనంతరం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మోదీని కలవడం కూడా ఓ ప్రాధాన్యత అంశంగా రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఆరు నెలల్లో కాంగ్రెస్ సర్కార్ కూలిపోతుందని మాజీ మంత్రి బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయకర్ కూడా ఈ మధ్యనే మాట్లాడటం విశేషం. మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య కుమ్ములాటలు జరుగుతున్నాయని, ప్రభుత్వం కుప్పకూలుతుందని ఎర్రబెల్లి వ్యాఖ్యానించారు. ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ ఘోర పరభావం వల్ల పార్టీ నేతల్లో, కార్యకర్తల్లో విశ్వాసం లోపించిందని చెప్పారు. ఎర్రబెల్లి మాత్రమే కాకుండా, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేతలు హరీశ్ రావు, కవితలు కూడా పలు వేదికలపై ఇదే అంశాన్ని ప్రస్తావించడం విశేషం. ఇక లెటెస్ట్ గా ఎమ్మెల్సీ కవిత విమర్శలు చూస్తే, రాష్ట్రంలో కాంగ్రెస్ ను బీజేపీనే కాపాడుతుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి స్వతహాగా ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న నాయకుడని, బీజేపీతో మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఈ కామెంట్స్ ద్వారా బీజేపీకి రేవంత్ రెడ్డి సన్నిహితంగా ఉంటున్నారన్న అర్థం వచ్చేలా ఉంది. విపక్షాలతో రాజకీయం ఇలా ఉంటే ఈ మధ్య కాలంలో అంతర్గతంగా కొంత అసంతృప్తి కాంగ్రెస్ పార్టీలో కనిపిస్తోంది. ముఖ్యంగా బీసీ కులగణన తర్వాత ఆ పార్టీలోని బీసీ నేతలు కొందరు బాహటంగానే రేవంత్ సర్కార్ పై నిప్పులు చెరగడం, పార్టీలో సీనియర్ నేతలయిన జీవన్ రెడ్డి, చిన్నారెడ్డి, మధుయాష్కీ, అంజన్ కుమార్ యాదవ్ వంటి వారి అసంతృప్త రాగాలు హస్తం పార్టీలో వినిపించాయి. ఎస్సీ వర్గీకరణపై మంద కృష్ణ మాదిగ రేవంత్ సర్కార్ పై తమ రిజర్వేషన్ల శాతం తగ్గించాయన్న వ్యాఖ్యలు పార్టీలో చర్చకు దారి తీశాయి. మరో వైపు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన గులాబీ ఎమ్మెల్యేలు అంసతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి , కోనేరు కోనప్ప, దానం నాగేందర్ వంటి వాళ్లు ప్రభుత్వ తీరును , హస్తం పార్టీ నేతల తీరును బహిరంగంగానే తప్పుపట్టిన పరిస్థితి. మరో వైపు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల కేసు సుప్రింకోర్టులో ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు చేజారితే అప్పుడు ప్రతిపక్ష పార్టీలయిన బీజేపీ, బీఆర్ఎస్ లకు కాంగ్రెస్ సర్కార్ ను కూల్చడం అంత పెద్ద విషయం కాదు. నలుగురైదుగురు అసంతృప్త హస్తం ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తే కాంగ్రెస్ సర్కార్ కూలడం ఖాయం. అయితే ఇప్పటికిప్పుడు బీఆర్ఎస్ అంత సాహసం చేసే పరిస్థితుల్లో లేదు. మరో వైపు కాంగ్రెస్ కు ప్రధాన శత్రువయిన బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది. ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసిన చరిత్ర బీజేపీకి ఉంది. తెలంగాణలోఆ పరిస్థిత రాదన్న గ్యారంటీ ఏం లేదు. అయితే ఇలాంటి రాజకీయ పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కలవడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. మోదీని ప్రసన్నం చేసుకునేందుకే రేవంత్ ఢిల్లీ పర్యటన సాగిందని ఇప్పటికే బీఆర్ ఎస్ నేతలు ప్రచారం ప్రారంభించారు. ప్రధాని మోదీని కలిసేందుకు మరో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, అధికార బృందం వెళ్లినా సీఎం రేవంత్ రెడ్డితో ముఖాముఖి చర్చ జరిగినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఒంటరిగా ఏం మాట్లాడుకున్నారన్న చర్చ ప్రస్తుతం సోషల్ మీడియాలో సాగుతోంది. సహజంగా రాష్ట్ర సమస్యలపైనే అయితే మరో మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్, ఇతర అధికారులు కూడా సమావేశంలో ఉంటారని, కాని సీఎం ఒక్కడే కలవడం ఏంటన్న ప్రశ్నలు వేస్తున్నాయి ప్రతిపక్ష పార్టీ నేతలు. ఇది కేవలం రాజకీయ సమావేశమేనని, మోదీని కలిసి రాజకీయ విషయాలు చర్చించడానికే రాష్ట్ర సమస్యలను సాకుగా తీసుకుని కలిశారన్న అనుమానాలను అటు బీఆర్ఎస్ ముఖ్య నేతలు లేవదీస్తున్నారు.ప్రధాని మోదీ డైరెక్షన్ లోనే రేవంత్ సర్కార్ సాగుతుందని ఆ పార్టీ సీనియర్ నేత కవిత సైతం కామెంట్ చేయడం విశేషం. రాజకీయాల్లో ప్రతీ పరిణామం కీలకమే. కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతలు కాకతాళీయంగా రేవంత్ సర్కార్ ను డిఫెన్స్ లోకి నెట్టడానికే ఆరు నెలల్లో కూలిపోతుందని చెప్పారా... లేక అలాంటి రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయా అంటే మరి కొంత కాలం వేచి చూడాల్సిందే.

## పిల్లలకు ఉత్తమ విద్యాబోధన చేయాలి

నారాయణపేట: ప్రత్యేక అవస రాలు గల పిల్లలకు ఉత్తమ విద్యా బోధన చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశిం చారు. నారాయణపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సింగార్‌బేస్, భవిత కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బోధన ఏవిధంగా జరుగుతుందో పరిశీలించారు. భవిత కేంద్రంలో జరి గే కార్యక్రమాలు, ఫిజియోథెరపీ, హోమ్ బేసిక్ ఎడ్యుకేషన్ గురించి సంబంధిత ఐఈఆర్పీ, ఎం ఈవోలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐఈఆర్పీ కోఆర్డినేటర్ రాజేంద్రకుమార్, యాదయ్యశెట్టి, శ్రీనివాస్, సెక్టోరియల్ అధికారి, ఎంఈవో బాలాజీ, శ్రీనివాస్, విజయలక్ష్మి తదితరులున్నారు.

## దుండిగల్ రైతుల ధర్నాకు ఎంపి ఈటల మద్దతు

కుత్బుల్లాపూర్ : మేడ్చల్ జిల్లా దుండిగల్ గ్రామంలో రైతు ధర్నాలో యం.పి ఈటల రాజేందర్ పాల్గొని మద్దతు తెలిపారు. తమ భూములను బలవంతంగా లాక్కొని రవాణా శాఖ కు కేటాయించినందకు భూమిని కొల్పోయిన రైతులు నిరసన ధర్నా చేసారు. సర్వే నెం. 453, 454 అసైన్డ్ భూమిలోని 40 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వ ఏకపక్షం గా వ్యవహరించి ఆర్టీఓ కార్యాల యానికి కేటాయించడం సమంజసం కాదని మల్కాజిగిరి యం.పి ఈటల రాజేందర్ అన్నారు. దుండిగల్ గ్రామ వార్డు కార్యాలయం ఆవరణలో రైతులు ఆందోళనకు దిగడంతో రైతులకు అండగా బి.జె.పి పార్టీ ఉంటుందని రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సమాచారం ఇవ్వ కుండా 40 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని ఆర్టీఓ కార్యాలయానికి అప్పగించడం సమంజ సం కాదన్నాడు. 430 ఎకరాల అసైన్డ్ భూమిని స్వాధీనం చేసు కునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అప్రమత్తంగా ఉండాలన్నారు. న్యాయం జరగా లంటే రాజకీయాలకు అతీతంగా రైతులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. గత ప్రభుత్వం తప్పిదం వల్లే రైతులు నష్టపోవాల్సి వస్తుందని, భూమిని కోల్పోయిన రైతులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమం లో బి.జె.పి జిల్లా ఇన్ ఛార్జ్ మల్లారెడ్డి,, పీసిరి కృష్ణారెడ్డి, విఘ్నేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

రాజోలి : అర్హులై న చేనేత కార్మికులందరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని జోగుళాంబ గద్వాల జిల్లా చేనేత, జౌళీశాఖ ఏడీ గోవిందయ్య అన్నారు. మండల కేంద్రమైన రాజోలిలో చేనేత సహకార సంఘం కార్యాలయాన్ని ఆయ న తనిఖీ చేశారు. సంఘం రికార్డుల ను, స్టాక్ రికార్డులను పరిశీలించారు. స్టాకు వి వరాలను తప్పకుండా రికార్డులో నమోదు చే యాలని సంఘం ఇన్‌చార్జ్ అధ్యక్షుడు దోత్రె శ్రీనివాసులుకు సూచించారు. అనంతరం గ్రామం లో జరుగుతున్న మగ్గాల సర్వేను పరిశీలించా రు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, మగ్గాల పరిశీలన పారదర్శకంగా నిర్వహించారులని అధికారులకు సూచించారు. కార్యక్రమం లో ఏడీవోలు కిషోర్‌నాయక్, గోపాల్, క్లస్టర్ సీడీ ఈలు శివకుమార్, జేడీవోలు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు జన్మదిన వేడుకలు

**వేద న్యూస్, మడికొండ :**

కాజీపేట మండలం, మడికొండ చౌరస్తా యందు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు 63వ జన్మదిన సందర్భంగా వారి ఇంటికెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మడికొండ చౌరస్తా యందు కేక్ కట్ చేసి, ప్రజలకు పండ్లను పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆయురారోగ్యంగా ఉండి, వర్ధన్నపేట ప్రజలకు ఇంకా అనేక సేవలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టు గుట్ట చైర్మన్ రఘుచందర్, పిఎసిఎస్ డైరెక్టర్ దువ్వ శ్రీకాంత్, వస్కుల శంకర్, రాజారపు స్వామి, నాగరాజు, మోహన్, బిల్ల రవి, బైరి కొమురయ్య, దువ్వ విజయ్, పల్లపు అర్జున్, కృష్ణారెడ్డి, రజిని, వేణు యాదవ్, వస్కుల శీను, శివ, జిట్ట సంటి, వినయ్, అప్పి, దయాకర్, సంతోష్, రాజు, ప్రశాంత్, గౌతమ్, రాజు, కృష్ణ, బిక్షపతి, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**



వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో నేటి నుండి ఈ నెల 25వ తేది వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో163 బీఎన్ఎస్ఎస్ చట్టం అమలు అవుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గుంపులుగా ఉండడం,ర్యాలీలు, సభలు, ధర్నాలు, సమావేశాలు నిర్వహించడం ఊరేగింపులు చేయడం నిషేధించబడ్డాతాయి అన్నారు. అలాగే పరీక్ష సమయాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమించినచో వారిపై చట్టం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.



## చిన్నారులకు రూ.52 వేల ఆర్థిక చేయూత

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గంలో కొద్ది రోజుల క్రితం పాములపాడు గ్రామానికి చెందిన దాసరి నాగయ్య ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. కొన్ని సంవత్సరాల క్రితం వారి సతీమణి కూడా స్వర్గస్థులు అవడంతో తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురు పిల్లలు అనాథలుగా మిగిలిపోయారు. ఇట్టి విషయం తెలుసుకున్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి తనయులు, యువ నాయకులు బత్తుల సాయి ప్రసన్న కుమార్ రెడ్డి ని పంపించి గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు 52 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడంతో పాటు పిల్లల చదువులకు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పాములపాడు గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లైన్‌మెన్‌లను సన్మానించిన విద్యుత్ శాఖ డిఈ

**వేద న్యూస్, కమలాపూర్ :**



మార్చి 4వ తేదీ లైన్ మెన్ డే సందర్భంగా హనుమకొండ జిల్లా కమలాపూర్ సెక్షన్ ఆఫీసులో ఏఈ రాములు ఆధ్వర్యంలో విధుల పట్ల నిబద్ధతతో పని చేసినటువంటి లైన్ మెన్ మహేందర్, అసిస్టెంట్ లైన్ మెన్ ప్రేమ్ కుమార్ లను హనుమకొండ రూరల్ విద్యుత్ శాఖ డిఈ (డివిజనల్ ఇంజనీర్) సౌమ్య నాయక్, ఏడిఈ (అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్) వంశీకృష్ణ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో పనిచేసే లైన్ మెన్‌లు విధి నిర్వహణలో చాలా యాక్టివ్‌గా ఉంటారని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ సంఫరా జరగడంలో లైన్ మెన్ లది కీలక పాత్ర అని, విద్యుత్ సరఫరాలో ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు తక్షణమే స్పందించి ఆ సమస్యకు అప్పటకప్పుడు పరిష్కారం చూపి ఎలాంటి ఇబ్బందులు లేకుండా యధావిధిగా విద్యుత్ సరఫరా జరిగేలా లైన్ మెన్‌లు పనిచేస్తారని ఈ సందర్భంగా గుర్తు చేసి వారికి అభినందనలు తెలిపారు. సబ్ ఇంజనీర్ సతీష్, లైన్ మెన్ షాబుద్దీన్, సాగర్, సంతోష్, మల్లం రాజు, నరేష్, కుమారస్వామి, ఆర్టిజన్ రాము, అన్‌మ్యాన్‌లు వెంకటేష్, రాంబాబు, రాజు ఉన్నారు.

## ..35వ ర్యాంక్‌గా కమలాపూర్ తేజం

మొదటి పేజీ తరువాయి

సాధించింది. కమలాపూర్‌కు చెందిన చేరాల రాజ్ కుమార్ - సరస్వతి దంపతుల కుమార్తె అయినటువంటి సిరి సహస్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ ఆఫ్ ఇండియా వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సిఏ ఇంటర్మీడియట్ బోత్ పరీక్షల్లో ఆల్ ఇండియా లెవెల్ లో 35వ ర్యాంకు సాధించి కమలాపూర్ కీర్తిని ఆల్ ఇండియా లెవెల్లో చాటింది. అంతకుముందు తాను ఇంటర్మీడియట్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ఆ ఇంటర్మీడియట్ పరీక్షల్లో కూడా తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల పరంగా చూస్తే చేరాల సిరి అప్పుడు కూడా రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించి కమలాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు ఎంతో పేరు తెచ్చిపెట్టింది. ఇలా తాను విద్యనభ్యసిస్తున్న చోటల్లా రికార్డులు నెలకొల్పుతూ తాను విద్యనభ్యసిస్తున్న విద్యాసంస్థకు, పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు అందరికీ గొప్ప పేరు తీసుకొస్తున్న చేరాల సిరిని అందరూ అభినందిస్తున్నారు. భవిష్యత్తులో ఇదేవిధంగా విద్యలో ముందుకు వెళుతూ మరింత గొప్పగా ఎదగాలని, గొప్ప స్థాయికి చేరుకోవాలని, కమలాపూర్ కీర్తిని ఆల్ ఇండియా లెవెల్లో మరింత గొప్పగా చాటాలని ఆకాంక్షించారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**వేద న్యూస్, మరిపెడ :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ నందు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా పూర్తిస్థాయి బాధ్యతలతో రోజంతా విద్యార్థులు విద్యాబోధన చేశారని ప్రధానోపాధ్యాయులు ఎర్ర అనంత రావు తెలియ జేశారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థు లలో ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం మరియు బాధ్యత పెరుగుతాయని వివరించారు.

ఈ స్వయం పరిపాలనా దినోత్సవంలో విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా స్వప్న, కలెక్టర్‌గా మణికంఠ, ఆర్జేడిగా దామోదర్, డిఈఓగా సోనియా, ఎంఈఓగా అంజలి, ఉపాధ్యాయులుగా కొందరు విద్యార్థులు, బోధనేతర సిబ్బందిగా మరికొందరు మొత్తంగా 45 మంది స్టాఫ్ వివిధ పాత్రలు పోషించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఉత్తమ ప్రదర్శన కనపరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థుల ప్రదర్శన పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్ మరియు ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా, అనిత, రాజకుమారి, సుధా, మంజుశ్రీ, భువనేశ్వరి, శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# వైభవంగా అభ్యాస్ టెక్నో స్కూల్ ఫేర్వెల్ డే వేడుకలు

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని అభ్యాస్ టెక్నో విద్యా సంస్థలలో పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ డేను పట్టణంలోని టిఎన్ఆర్ గార్డెన్స్‌లో చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి-పుష్పాలత లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని,చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలత లు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత విద్యను అభ్యసించి మంచి మార్గంలో ముందుకు నడవాలని, పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి ఉన్నత విద్య ను అభ్యసించి పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. పాఠశాల చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 2008లో 140 మంది విద్యార్థులతో



ప్రారంభమై నేడు 1500 మంది విద్యార్థుల సంఖ్యను కలిగి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దామన్నారు. విద్యార్థులు మా పాఠశాలలో క్రమశిక్షణతో పాటు కల్చరల్ ఆక్టివిటీతో పాటు అన్ని రంగాలలో ముందుంటారని, విద్యాసంస్థ స్థాపించినప్పటి నుండి నేటి వరకు విద్యార్థులు ఉత్తీర్ణతలో ముందుంటున్నారని అలాగే జిల్లా స్థాయిలో మా సంస్థకు మంచి పేరును తెచ్చి పెడుతున్న విద్యార్థులకు తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు,చదువే అన్నిటికంటే విలువైనదని, ప్రతి విద్యార్థి భవిష్యత్తులో మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరారు. విద్యార్థులు ఇప్పటివరకు వివిధ దేశాలలో సాఫ్ట్వేర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారని వారి లాగానే ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థానాలోకి వారన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వీడ్కోలు సమావేశంను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,మాజీ ఎం పి టిసి బెజ్జం సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు, ఫ్లోర్ ఇన్చార్జి లు సలాకర్, నరసింహారెడ్డి, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీలు విద్యార్థుల తల్లిదండ్రులు, డ్యాన్స్ మాస్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# బరితెగింపు బాసిజం..!

మొదటి పేజీ తరువాయి

కొన్ని వర్గాలు.. ఇక సామాన్యుడిని ఏ విధంగా పీల్చి పిప్పి చేస్తున్నాయని అర్థం చేసుకోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వరంగల్ బల్దియాలో అవినీతి వేళ్లూనుకుపోయిందని, కరప్షన్‌కు కేరాఫ్ అన్నట్టుగా పరిస్థితులు మారాయని కొందరు పేర్కొంటున్నారు.

### కావాలనే ప్రాసెస్ డిలే..!

2022 డిసెంబర్‌లో వచ్చిన నోటిఫికేషన్ ప్రకారం.. గ్రూప్-4 ఉద్యోగ ఖాళీలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఉద్యోగాల కోసం అప్లయ్ చేసుకున్న అభ్యర్థులు సుమారు ఏండ్లుగా ప్రిపేరయిన వారు.. కష్టపడి చదివి ఉద్యోగాలను సంపాదించారు. నోటిఫికేషన్ ప్రాసెస్‌లోనూ రెండేండ్ల టైం గడిచింది. అనంతరం సుమారు 39 మంది గ్రూప్-4 ఉద్యోగులను వరంగల్ బల్దియాకు అలాట్ చేశారు. వీరి అలాట్‌మెంట్‌కు సంబంధించిన ప్రొసీడింగ్స్ 2024 డిసెంబర్ నెలాఖరులో వెలువడ్డాయి. దీంతో అభ్యర్థులు కొందరు వెంటనే వరంగల్ బల్దియాలో రిపోర్టు చేశారు. మరి కొందరు జనవరి ఆరంభంలో వచ్చి.. అందుకు సంబంధించిన ఫార్మాలిటీస్‌ను పూర్తి చేశారు. ఇతర సర్టిఫికెట్లన్నీ సమర్పించి.. డ్యూటీలో జాయిన్ అయ్యారు. కాగా, వారు ఇలా ఉద్యోగంలో చేరగానే వారికి ఇబ్బందులు మొదలయ్యాయి. పై అధికారులు వారికి కేటాయించిన శాఖకు సంబంధించిన విధులు కాకుండా ఇతర విభాగాల పనులు అప్పగించడం ప్రారంభించారు. ట్రైనింగ్ సైతం లేకుండానే డ్యూటీలు అలాట్ చేశారు. వీరికి ఐడీ కార్డు, ప్రాన్ నంబర్..ఇతర ఫార్మాలిటీస్‌కు సంబంధించిన పనులు చేయడంలో జాప్యం చేస్తూ.. సాగదీస్తున్నారు. ఇతర శాఖలకు సంబంధించిన విధులు నిర్వర్తించే క్రమంలో కనీసంగా తమకు ఐడీ కార్డు లేదని, విధి నిర్వహణలో ఇబ్బందులు ఎదురైతే బాధ్యులెవరని వాపోతున్నారు.

### ఇతర జిల్లాల్లో వేతనాలు వచ్చాయి

ఏండ్లుగా సర్కారీ కొలువు కోసం కష్టపడి చదివి.. సుమారు రెండున్నరేండ్లు గ్రూప్-4పైనే ఆశలు పెట్టుకుని కొలువు సంపాదించిన తమకు.. వరంగల్ బల్దియాలో ఉద్యోగంలో చేరగానే ఇబ్బందులు మొదలయ్యాయని ఆవేదన చెందుతున్నట్టు తెలుస్తోంది. వేరే జిల్లాల్లో జాయిన్ అయిన 15 రోజుల్లోనే ప్రాన్ ఐడీ, గుర్తింపు నంబర్ జనరేట్ అవడంతో పాటు ఈఎస్ఐసీ వరకు ప్రాసెస్ పూర్తయి..వారికి జీతాలు సైతం వచ్చాయని పేర్కొంటున్నారు. కాగా, తమకు మాత్రం ఇంకా కనీసంగా ఐడీ కార్డు కూడా దక్కలేదని విచారం వ్యక్తం చేస్తున్నారు.

### ఉన్నతాధికారులు దృష్టి సారించాలి

జనవరి నెలకు సంబంధించి వేతనం చెల్లించకపోయినప్పటికీ గ్రూప్-4 ఉద్యోగులు ఫిబ్రవరిలో వస్తాయని ఆశతో ఎదురుచూశారు. కాగా, ఫిబ్రవరి పోయి ఇప్పుడు మార్చి వచ్చింది. అయినా ఇంత వరకు సదరు ఉద్యోగుల జీతాల ప్రస్తావనపై పెద్ద సార్లలో కదలిక అయితే కనడటం లేదని తెలుస్తోంది. దీంతో గ్రూప్-4 ఎంప్లాయీస్ నైరాశ్యంలో కూరుకుపోయి అవస్థలు పడుతున్నారు. సర్కారు కొలువు వచ్చినప్పటికీ తమకు ఆనందం లేకుండా పోయిందని, కనీసంగా రోజువారీ ఖర్చులు కూడా లేక ఇతరులపైన ఆధారపడాల్సి వస్తోందని వివరిస్తున్నారు. రెండు నెలలుగా అప్పులు చేస్తూ విధులు నిర్వహిస్తూ..అప్పుల పాలవుతున్నామని కొందరు ఆవేదనతో చెప్తున్నారు. ఏండ్ల పాటు తినీతినక పుస్తకాలతో కుస్తీపట్టి.. తల్లిదండ్రులు, స్నేహితులను డబ్బులు అడుక్కొని.. వాటితో అడ్జస్ట్ అయి.. చివరకు కొలువు సాధిస్తే.. ఇప్పుడు కూడా మళ్లీ అదే పరిస్థితి కొనసాగుతోందని చెబుతున్నారు.

ఉన్నతాధికారులు ఈ విషయాలపై దృష్టి సారించి.. తమకు న్యాయం చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. దీనికి తోడు బల్దియా పై స్థాయి వర్గాల్లోని ఓ పెద్ద సారు తీరు విస్మయం గొలిపే విధంగా ఉందని కొందరు ఉద్యోగులు వాపోతున్నట్టు తెలిసింది. సదరు సారు.. మహిళా ఉద్యోగులను ఇబ్బందుల్లోకి నెట్టేందుకు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. కొందరిని టార్గెట్ చేసి మరీ మధ్యవర్తుల ద్వారా వేధింపులకు గురి చేస్తున్నట్టు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### అవినీతికి ఆలవాలంగా మున్సిపల్ శాఖ!

తమకు సంబంధం లేని విధులు కేటాయించడంతో.. ఆ సర్వేలు చేసేందుకు అవసరమయ్యే హై ఎండ్ స్మార్ట్ ఫోన్, ఖర్చులు తామే భరించాల్సి వస్తోందని ఆవేదనతో గ్రూప్-4 ఉద్యోగులు చెప్తున్నారు. ఏండ్ల పాటు సర్వీస్‌లో ఉండాల్సిన ఉద్యోగులను ప్రారంభంలోనే ఇబ్బందులకు గురి చేస్తూ.. ఆమ్యామ్యాలు ఇవ్వాల్సిందేనని అప్రకటిత ఆదేశాలివ్వడం ద్వారా.. అనతి కాలంలోనే వారు సైతం అవినీతి చక్రంలో బందీ అయిపోయే ప్రమాదముందని పలువురు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన యువ ఉద్యోగులకు 'ఆదిలోనే హంసపాదు' అన్నట్టుగా.. ఇన్ని రకాల ఇబ్బందులకు గురిచేస్తే.. వారు భవిష్యత్తులో కాదు వర్తమానంలోనే అవినీతి మరకలను అంటించుకునేందుకు ఏ మాత్రం వెనకాడని పరిస్థితులు నెలకొంటాయని వివరిస్తున్నారు. వ్యవస్థలో ఇంతలా కరప్షన్ వెళ్లూనుకునిపోతే ఇక సామాన్యుడికి సర్కారీ సేవలు వెరీ కాస్ట్లీగా మారి.. గుదిబండగా మారుతాయని చెప్తున్నారు. బల్దియా పెద్ద సార్ల తీరుపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు గెలుపు చారిత్రాత్మకం

**వేద న్యూస్, నల్లబెల్లి:**






ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి గెలుపు చారిత్రాత్మకమని ఆ సంఘం నల్లబెల్లి అధ్యక్ష, కార్యదర్శులు నకిరెడ్డి మహేందర్, ఉడుత రాజేందర్ అన్నారు. మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండలంలోని పలు పాఠశాలల్లో పీఆర్‌టీయూ విజయం పట్ల స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు 30 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్సి, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు 30 శాతం జీతం పెంపు, 61 సంవత్సరాల రిటైర్మెంట్ వయసు పెంపు, కాంట్రాక్టు ఉపాధ్యాయులకు 180 రోజుల ప్రసూతి సెలవుల వంటి ఎన్నో చారిత్రాత్మకమైన జీవోలు తీసుకొచ్చినటువంటి సంఘం పిఆర్టియు అని అన్నారు. ఆ సంఘంపై నమ్మకంతో రానున్న రోజుల్లో సిపిఎస్ రద్దు, ఏకీకృత సర్వీసు రూల్స్, హెల్త్ కార్డ్స్, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపా ధ్యాయులకు పే స్కేల్ సాధించుట, పెండింగ్ బిల్లుల సాధన శ్రీపాల్ రెడ్డితోనే సాధ్యం అవుతుందనే నమ్మకంతో మండలంలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సంఘాల కతీతంగా ఓటు వేసి గెలిపించినందుకు పిఆర్ టియు నల్లబెల్లి మండల పక్షనా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోనీ పాఠశాలలో శ్రీపాల్ రెడ్డి గెలుపును పురస్కరించుకొని మధ్యాహ్న భోజన విరామ సమయంలో మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గౌని చంద్రశేఖర్, చిట్టిరెడ్డి తిరుపతిరెడ్డి, డి.శ్రీధర్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురం బద్రీనాథ్, డీ.లక్య, మండల అసోసియేట్ అధ్యక్షులు బానోత్ కృష్ణ, మండల ఉపాధ్యక్షులు బాలు, మండల మహిళా కార్యదర్శి అరుణ పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073